ప్రచురణార్హమైన

**భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము**

**సివిల్ అప్పీల్ 223సంబంధిత కోర్ట్ అధికార పరిధి**

**క్రిమినల్ అప్పీల్ నెంబర్–1662/2019**
**(ఎస్.ఎల్.పి.(క్రిమినల్) నెంబర్. 3632/2019 నుండి వెలువడిన)**

తెలంగాణా రాష్ట్రము ................వాది(లు)
మరియు

శ్రీ మనాజీపేట్ @ మంజీపేట్ సర్వేశ్వర్ రెడ్డి ...........ప్రతివాది(లు)

**మరియు**

**క్రిమినల్ అప్పీల్ నెంబర్–1662/2019**
**(ఎస్.ఎల్.పి.(క్రిమినల్) నెంబర్.4074/2019 నుండి వెలువడిన)**

**తీర్పు**

**హేమంత్ గుప్తా, న్యాయమూర్తి.**

1. ప్రస్తుత అప్పీళ్లలో హైదరాబాద్ హైకోర్టు యొక్క 24వ తేదీ డిసెంబర్ నెల , 2018లో జారీ చేసిన ఉత్తర్వులోని విషయము సవాలు చేయబడినది , ఒకటి రాష్ట్ర ప్రభుత్వము మరియొకటి ముద్దాయి– ఆఫీసర్ వేయుట జరిగినది.

2. ముద్దాయి—ఆఫీసరు 09-11-2011 తేదీ నాటి, క్రైమ్ నెంబర్. 28 / ఎసిబి– సిఐయు – హెచ్ వైడి/2011 పై దాఖలు చేసిన పిటిషన్ క్రిమినల్ పోసిజర్ కోడ్ , 1973 (క్లుప్తంగా 'కోడ్') లోని సెక్షన్ 482 ప్రకారము హైకోర్టు పాక్షికంగా అనుకూల నిర్ణయమును ప్రకటించెను.

3. ఉదయము సుమారు 10:00 గంటలకు సి.హెచ్. సుధాకర్ , డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ (క్లుప్తంగా, 'డిఎస్పి'), ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా అటువంటి ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయబడినది. ఎఫ్.ఐ.ఆర్. ఈ క్రింది విధంగా ఉన్నది :

"నమ్మదగిన సమాచారం మేరకు , శ్రీ. మంగి పేట్ @ మంగి పేట్ సర్వేశ్వర్ రెడ్డి , తండ్రి: లేట్ నర్సింహరెడ్డి , వయస్సు 51 సం ,,లు వృతి : ఓ.ఎస్.డి. రంగారెడ్డి జిల్లా , వికారాబాద్ , నివాసం: ప్లాట్ నెంబర్.401, వెంకటాద్రి అపార్టుమెంట్స్, హెచ్.పి.సి.ఎల్. , పెట్రోల్ పంపు , వెనుక గచ్చిబౌలి, హైదరాబాద్ , మరియు మహబూబునగర్ జిల్లా ,

వనపర్తి , తాలూకా, వెల్టూర్ (పోస్టు) చిల్కటోని పల్లి గ్రామం స్వస్థలంకు చెందినవాడు. ముద్దాయి—ఆఫీసరు తేదీ. 19-09-1985 రోజున , సబ్ ఇన్స్ పెక్టరుగా ప్రభుత్వ సర్వీసులో చేరినాడు మరియు తేదీ. 04-04-1995లో పోలీసు ఇన్స్ పెక్టరుగా మరియు 2007 సం ,,లో డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుగా పదోన్నతి పొంది ఉన్నారు. ఎస్.ఐ , ఆఫ్ పోలీసుగా రాయదుర్గం , హయాత్ నగర్ ,మరియు మల్కాజుగిరిలోను, సైబారాబాద్ కమిషనరేటుకు చెందిన, సర్కిల్ ఇన్స్ పెక్టరుగా , నల్గొండ జిల్లాలోని హుజూర్ నగర్, నార్సింగి, ఉప్పల్, రాజేంద్రనగర్ లోను, ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా , వికారాబాదులో ఒ.ఎస్.డి.గా పని చేస్తున్నారు.

తన సర్వీసు కాలంలో , ఆరు బహుళ అంతస్తుల భవనములు , ఒక బహుళ అంతస్తుల వాణిజ్య సముదాయము , 27 ఇళ్ల స్థలములు , మరియు 26 ఎకరముల భూమిని , హైదరాబాద్ , రంగారెడ్డి , మరియు మహబూబ్ నగర్ జిల్లాల్లోను , ఆయన సంపాదించుకున్నారు , ఒక స్కోర్పియో కారు ఒక హుండాయి వెర్న కారు , మరియు మారుతి కారు అన్ని కలిపి మొత్తం రూ. 3 ,55,61,500/- విలువ గలవి. సంపదించెను. ఎ .ఒ., మరియు అతని కుటుంబ సభ్యుల , అన్ని ఆదాయ వనరులు లెక్కించినట్లయితే సుమారుగా రూ . 60,00,000/- ఉన్నది. ముద్దాయి — ఆఫీసురు యొక్క సుమారు వ్యయము , ఇంటి ఖర్చులు, పిల్లల చదువులపై వ్యయము కలసి తాత్కాలికముగా రూ. 23 ,00,000/-లుగా లెక్కింపబడినది.సమంజసమైన ఆదాయం రూ. 60,00,000/-లు నుండి సమంజసమైన వ్యయము రూ.23 ,00,000/-లు తీసివేసినట్లయితే , అతని పొదుపు సుమారు రూ . 37,00,000/-లుగా ఉండవచ్చును.

సంభవమగు పొదుపు రూ. 37 ,00,000/-నుండి ముద్దాయి — ఆఫీసరు, దాదాపుగా రూ. 3 ,55,61,500/-లు విలువైన ఆస్తులు సమకూర్చుకున్నారు. ఆ విధంగా ముద్దాయి — ఆఫీసరు రూ. 3,18,61,500/-లు విలువైన ఆస్తులు కలిగి ఉన్నారు, అట్టి ఆస్తి ఆయనకు తెలిసిన ఆదాయ వనరులకి మించి ఉన్నది. ఆయన వాటికి సంతృప్తికరమైన వివరణ ఇవ్వలేకపోయినారు , ఆ విధంగా , సెక్షన్ 13(2) , 13(1) (ఇ)తో చదువబడిన , పి.సి. యాక్టు 1988 ప్రకారము నేరము చేసియున్నాడు.

సెక్షన్ 13(2) 13(1) (ఇ) తో చదువబడిన , అవినీతి నిరోధక చట్టం , 1988 ప్రకారము పైన చెప్పబడిన ఆఫీసరు పై , సంబంధిత అధికారుల అనుమతి పొంది , కేసు దాఖలు

చేయబడినది. అందువలన ఎఫ్.ఐ.ఆర్. ప్రాధమిక దర్యాప్తు నివేదిక నమోదు చేయబడినది.

4. దర్యాప్తు పూర్తి అయిన తరువాత , 09-10-2017నాడు ఛార్జీషీటు దాఖలు చేయబడినది. నివేదిక ప్రకారం , ముద్ధాయి – ఆఫీసరు రూ.3 ,18,61,500/ లు విలువ గల ఆస్తులు కలిగియున్నట్లు, మరియు తెలిపిన ఆదాయ వనరులను మించి ఉన్నదని , ఆరోపించబడినది. పొదుపు రూ. 37లక్షలకు విరుద్ధముగా మొత్తము ఆస్తుల విలువ సుమారుగా రూ.3 ,55,61,500/-లుగా కనుగొనబడినది. దర్యాప్తు సమయంలో 114 మంది సాక్ష్యులను ప్రశ్నించినారు. సి.హెచ్. సుధాకర్ , డి.ఎస్.పి., సి.ఐ.యు. , ఎ.సి.బి. , హైదరాబాద్ మరియు ఇతర ఐదుగురు దర్యాప్తు అధికారులు , దర్యాప్తు నిర్వహించినారు, మరియు తుది నివేదిక తయారు చేసియున్నారు.

5. నేరము రిజిస్టర్ చేయుటకు , అధికారము లేదనియు , సమాచారమిచ్చిన వారు , దర్యాప్తు అధికారి కాలేరనియు చార్జిషీటు రద్దు కొరకు వేసిన దరఖాస్తును , హైకోర్టు రద్దు పర్చినది. పైన చెప్పిన రెండు పరిశీలనల పట్ల , ప్రభుత్వము బాధపడినది. కానీ చార్జిషీటు రద్దు కొరకు మరియు హైకోర్టు వెలువర్చిన ప్రకటనలను ముద్దాయి – ఆఫీసరు సవాలు చేసినారు , నేరము నమోదు చేయుటకు ముందు ప్రాధమిక దర్యాప్తు చేయ లేదనియు , ఎట్టి అనుమతి లేదనియు , దర్యాప్తులో జాప్యము కలదనియు, అవి అన్నీ ముద్దాయి – ఆఫీసరు యొక్క హక్కులకు భంగకరమనియు ప్రశ్నించుట జరిగినది.

6. ముద్దాయి – ఆఫీసరు , సబ్ ఇన్స్ పెక్టరుగా , 19వ తేదీ సెప్టెంబర్ 1985లో చేరినట్లు , 4వ తేదీ ఏప్రిల్ 1997లో ఇన్స్ పెక్టరుగా పదోన్నతి పొందినట్లు , ప్రభుత్వ న్యాయవాది కుమారి బీనా మాధవన్, తెలియ చేసినారు. 2007 సంవత్సరంలో డి.ఎస్.పి. ,గా తదుపరి పదోన్నతి పొందినారు. దాఖలైన ఎఫ్.ఐ.ఆర్. , అనుసరించి , 30వ తేదీ ఏప్రిల్ , 2015లో , ఒక ముసాయిదా తుది నివేదిక తయారు చేయబడినది , కానీ అది 9వ తేదీ అక్టోబరు , 2017లో ముద్దాయి ఆఫీసరు 31వ తేదీ మే , 2017లో పదవీ విరమణ తదుపరి సమర్పించబడినది. అవినీతి నిరోధక చట్టం 1988 (క్లుప్తంగా ‘ చట్టము’), సెక్షన్ – 17 , అటువంటి చట్టంకి లోబడిన కేసుల దర్యాప్తుకు చెందినది. రాష్ట్ర ప్రభుత్వముచే అధీకృతమై, సాధారణ లేక ప్రత్యేక ఉత్తర్వు ద్వారా , ఇన్స్ పెక్టర్ హోదాకు తక్కువ కాని పోలీసు ఆఫీసరు, కూడా అటువంటి ఏ నేరములోనైనా దర్యాప్తు చేయవచ్చును. చట్టములోని క్లాజు (ఇ), సబ్ సెక్షన్ (1)కి చెందిన సెక్షన్ 13 , రీత్యా నేరమును , పోలీసు సూపరిడెంటు హోదాకి తక్కువ కాని ఆఫీసరు , ఉత్తర్వు లేకుండా, దర్యాప్తు చేయరాదు. చట్టములోని సెక్షన్ 17, ఈ క్రింది విధంగా చెప్పును :

" 17 దర్యాప్తు చేయుటకు అధీకృత వ్యక్తులు : –

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ , 1973 (2/1974),లో సూచించినట్లుగా, హోదాకు తక్కువ కాని ఏ పోలీసు ఆఫీసరు అయినా : –

ఎ) xx xx xx

బి) xx xx xx

సి) మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ యొక్క గాని లేక మొదటి తరగతి మేజిస్ట్రేట్ యొక్క గాని , సందర్భం ఏదైనా, ఉత్తర్వులు లేకుండ గానే పోలీసు డిప్యూటీ సూపరిండెంటు లేక ఒక సమాన హోదా కల్గిన పోలీసు ఆఫీసరు , ఈ చట్టము ప్రకారము, శిక్షింపదగిన నేరమును దర్యాప్తు చేయవచ్చును. లేక వారెంట్ లేకుండగానే అరెస్టు చేయవచ్చును. పోలీసు ఇన్స్ పెక్టర్ హోదాకి తక్కువ పోలీసు ఆఫీసరు, రాష్ట్ర ప్రభుత్వము యొక్క సాధారణ లేక ప్రత్యేక ఉత్తర్వు ద్వారా అధీకృతుడైనచో, మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ గాని, లేక మొదటి తరగతి మేజిస్ట్రేట్ గాని, వారి ఉత్తర్వు లేకుండానే, అటువంటి నేరములను దర్యాప్తు చేయవచ్చును లేక వారెంటు లేకుండానే నిర్బందించ వచ్చును:

సెక్షన్ (13)కు చెందిన సబ్ సెక్షన్ (1)లోని క్లాజు (ఇ)లో సూచించబడిన ఒక నేరము , పోలీసు సూపరిండెంట్ హోదాకి తక్కువ కానీ పోలీసు ఆఫీసరు ఉత్తర్వు లేకుండా,దర్యాప్తు చేయరాదు. "

7. 24 మే , 2008 నాటి గవర్నమెంట్ ఆర్డరు నెంబర్. 3168 శ్రీ కె. సంపత్ కుమార్ , జాయింట్ డైరెక్టర్ , అవినీతి నిరోధక శాఖను , స్పెషల్ డ్యూటీ ఆఫీసరుగా , తన 31 తేదీ మే , 2008, నాడు పదవీ విరమణ తదపరి ఆఫీసరు , స్పెషల్ డ్యూటీ పై , ఒక సంవత్సర కాలానికి గాను పునర్నియామక ఉత్తర్వును ప్రభుత్వ న్యాయవాది పేర్కొనుట జరిగినది. అటువంటి పునర్నియామక ఉత్తర్వులు 5 తేదీ మార్చి 2009 , 13వ తేదీ మే 2010 , మరియు 30వ మే 2011 , ప్రతి ఒక్క పునర్నియామకముగా, కాలపరిమితి యొక్క ఒక సంవత్సర కాలపు పొడిగింపుతో ఇవ్వబడినది. 9వ తేదీ నవంబరు, 2011 నాడు. జాయింట్ డైరెక్టర్ , సి.ఐ.యు. మరియు ఎస్.ఇ. ఎస్. అవినీతి నిరోధక శాఖ, డి.ఎస్.పి. , సి.హెచ్. సుధాకరుకు , ముద్దాయి – ఆఫీసరుపై చట్టము సెక్షన్–13(1)(ఇ)తో కలిపిన సెక్షన్–13(2) రీత్యా కేసు నమోదు చేయుటకు అధికారము ఇచ్చినారు. మరియు , ముద్దాయికి చెందిన ఆవరణలు , ముద్దాయి–ఆఫీసరు యొక్క బ్యాంకు పుస్తకములు , ముద్దాయి ఆఫీసరు యొక్క ఏ ఇతర సంబంధిత వ్యవహారములు ముద్దాయి ఆఫీసరు తరపున నిర్వహించు వ్యక్తిని తనిఖీ చేయవచ్చును , అట్టి కారణ భూతమైన పద్దులను తీసుకొనుటకు లేక ధృవీకరించిన వాటి యొక్క ప్రతులను, దర్యాప్తు నిమిత్తం తీసుకొనవచ్చును. అటువంటి అధికార మిచ్చు ఉత్తర్వుల దృష్ట్యా

ఎఫ్.ఐ.ఆర్. దాఖలు చేయబడినది ఇంటి ఆవరణలు సోదా చేయబడినవి మరియు ముద్దాయి – ఆఫీసరును అదుపులోనికి తీసుకొనుట జరిగినది.

8. భారత రాజ్యాంగములోని అనుచ్చేదము 16(ఆర్టికల్16)ను అమలు చేయకుండా చట్టములో చెప్పబడిన నింబంధనలు , ఉద్యోగ విరమణ వయసును పొడిగించుటకు అనుమతి ఇవ్వజాలవు అని నిర్ణయించుటకు, **యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరియు గిరీష్ జయంతి లాల్ వఘేలా మరియు ఇతరులు** ((2006) 2 ఎస్.సి.సి. 482 )కేసులో ప్రచురించబడిన తీర్పుపై , హైకోర్టు ఆధారపడినది. ఒక వ్యక్తి ఆరు నెలలు స్వల్ప కాలానికి నియమితుడైనచో లేక పద్ధతి ప్రకారం నియామకాము జరుపుటకు అభ్యర్థి లభించు వరకు , ఏది ముందైతే అది , ఆ కాలానికి ఆ వ్యక్తి కాంట్రాక్టు ఉద్యోగిగా పిలువబడును. కాంట్రాక్టు మీద నియమించబడినాడు , గానీ ప్రభుత్వ ఉద్యోగిగా పిలువబడడు. ఈ క్రింది వెలువరించిన పరిశీలనను హైకోర్టు త్రిప్పి పంపినది :

"21. ప్రతి వాది నెం.1 , యొక్క నియామకాము బహిరంగ ప్రకటన జారీ చేసిన పిమ్మట గానీ, కేంద్ర పాలిత ప్రాంతములను దామన్ మరియు దయ్యూకు చెందిన డ్రగ్స్ ఇన్స్ పెక్టెర్స్ సంబంధిత ఉద్యోగ నియమములను అనుసరించి అధీకృత పాలక సమితి ద్వారా నియమించబడినట్లుగా వాదించుట గానీ, సాక్ష్యములు దాఖలు చేయుట కానీ , జరగలేదు. ఆరు నెలలకు కాంట్రాక్టు పై జరిగిన అతని నియకామము ప్రస్తుత నిబంధనలకు సంబంధించినది. రాజ్యాంగములోని అనుచ్చేధము 16కు విధేయమైనదని , చెప్పే విధంగా ఏకోశానా నియామకము జరుగలేదు. నియామకము, సంపూర్ణముగా కాంట్రాక్టు సంబంధితము ప్రభుత్వ ఉద్యోగి హోదా దశ ఇంకనూ రాలేదు. కాంట్రాక్టు ఉద్యోగిగా ప్రతివాది నెంబర్.1 , పని చేయునపుడు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ల సంబంధిత ఉద్యోగ నియములచే పరిపాలితుడు కాలేదు. అతడు , కాజువల్ లేక ఎర్నెడ్ లీవులు వాడుకొనే ప్రత్యేకాధిరము అనుభవించలేదు. ప్రభుత్వ సర్వీసులకు సాధారణమైన భవిష్యనిధి, ప్రయోజనములు పొందుటకు , వినియోగించుకొను హక్కుగాని , ఏ విధమైన పింఛనుకు హక్కుగాని లేదు , అదే విధంగా అతనికి తొలగింపు భృతికి అర్హుడిని చేస్తూ తొలగించుట గాని లేక బదిలీ గాని చేయులేము. ప్రభుత్వ సర్వీసులో కొనసాగుతున్న ప్రభుత్వ ఉద్యోగికి విధించు స్వల్ప జరిమానాలు , అతనిపై విధించ జాలము లేక రాజ్యాంగములోని అధీకరణ 311, క్రింద అతను ఎట్టి భద్రతకు అర్హుడు కాలేదు. ఈ లక్షణముల దృష్ట్యా , ప్రతివాది నెంబర్–1ను, ప్రభుత్వ ఉద్యోగిగా చెప్ప సాధ్యము కాదు."

9. హైకోర్టు లిఖిత పర్చిన తర్కములోని క్రమము మరియు వారి ప్రకటనలలో మేము సుస్పష్టమైన శాసన విరుద్ధత గమనించినాము. **గిరీష్ జయంతి లాల్ వఘేలా ,** కేసులో కేంద్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ ద్వారా ఆ ఖాళీ భర్తీ క్రమపద్ధతిపై అభ్యర్థి ఎంపిక జరుగు వరకు , వఘేలా , నిర్ణయించిన వేతనముపై స్వల్పకాల కాంట్రాక్టు పై నియమించబడినాడు. క్రమపద్ధతిపై ఆ ఉద్యోగము

భర్తీ చేయుటకు చేసిన ప్రకటనలో , ప్రభుత్వ ఉద్యోగము కొరకు 5 సంవత్సరముల వయోపరిమిత సడలింపు ఉద్దేశించినారు. క్రమపద్ధతిపై నియామకము, కొరకు ప్రభుత్వ ఉద్యోగికి , ఉండు వయసులో సడలింపు ఆయన కోరినాడు. అది ఒక కాంట్రాక్టు , సర్వీసు నిబంధనలకు లోబడినది , రాజ్యాంగములోని ఆర్టికల్ 309, యొక్క షరతులకు లోబడి కూర్చబడిన నిబంధనల ప్రకారం కాదు. అందువలన క్రమపద్ధతిపై కేంద్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ ప్రకటించిన ఉద్యోగమునకు ఉన్న , అధిక వయస్సు, సడలింపునకు, అర్హుడు కాదని నిర్ణయించబడినది.

10. రాజ్యాంగములోని అనుచ్ఛేదము 310 , యొక్క ఆలోచన , స్పష్టమైన ఏర్పాటు ఉంటే తప్ప , రక్షణ శాఖ నందలి సభ్యుడైన ప్రతి వ్యక్తి, లేక అఖిల భారత సర్వీసులో గాని, లేక రక్షణ శాఖ సంబంధిత ఏదేని పదవి , లేక కేంద్రములోని సివిల్ పదవి గాని , రాష్ట్రపతి చిత్తాను సారం పదవి నిర్వహిస్తారు. ఏమైనప్పటికి, రాష్ట్ర సర్వీసులు సంబంధి ంచి అతను లేక ఆమె , గవర్నర్ చిత్తానుసారం పదవి నిర్వహిస్తారు. ప్రస్తుత కేసులో , ఆర్టికల్ 162 రీత్యా భారత రాజ్యాంగము ప్రసాదించిన అధికార వినియోగము క్రింద రాష్ట్ర ప్రభుత్వము , శ్రీ కె. సంపత్ కుమారును , ఒక సంవత్సరము కొరకు పునర్నియమించినది. కేంద్రము లేక రాష్ట్ర ప్రభుత్వ సర్వీసు నిబంధనలలో , గతంలో ఒకసారి ఉన్న వ్యక్తిని పునర్నియామకము చేయరాదని ఏ సర్వీసు నిబంధనలలోను, నిషేధము లేదు.

11. లిస్టులోని II ఎంట్రీ 2ఎ యొక్క నిబంధనలననుసరించి , పోలీసు ( రైల్వే మరియు గ్రామ పోలీసుతో సహ) ఎంట్రీ 2లిస్టు I, స్టేట్ లిస్టులో ఉండును. అందువలన రాష్ట్ర పోలీసు , వ్యవస్థలోని వివిధ శాఖలు, రాష్ట్ర శాసన సంబంధిత, పరిధిలోనికి వచ్చును మరియు. పదవీ విరమణ చేసిన భారత దేశ పోలీసు సర్వీసులోని , సభ్యుడి పునర్నియామకము , రాష్ట్ర కార్య నిర్వాహక అధికారము క్రిందికి వచ్చును. ఒక పునర్నియమిత అధికారిగా ఆయన పౌర సంబంధిత పదివిలో ఆయన వేతనము రాష్ట్ర ఖజానా నుండి చెల్లింపబడుతున్నది. ఆయన అవినీతి నిరోధక శాఖలో విధులు మరియు బాధ్యతలు నిర్వహించు చున్నారు.

12. **పి.హెచ్.పాల్ మనోజ్ పాండియన్ మరియు పి. వెల్దురై** ( (1982) 1 ఎస్.సి.సి. 214 ) కేసులో, వెలువరించిన అభిప్రాయము ఏమనగా , రాష్ట్రము యొక్క కార్య నిర్వహణాధికారము , రాష్ట్ర శాసన సంబంధిత అధికారముతో సహ—వ్యాపకమగును , అనగా ఒక విషయము పై శాసన సభ చట్టము చేయు అధికార పరిధి ఉన్నట్లయితే , రాష్ట్ర కార్య నిర్వహణాధికారము కూడా నిబంధనలు చేయవచ్చును మరియు, వాటి విషయంలో ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయవచ్చును. ఈ కోర్టు ఈ క్రింది విధంగా అభిప్రాయ పడినది :

"48. పాలనాధికార వర్గము యొక్క అధికారములు కేవలం చట్టములు అమలు చేయుటకే పరిమితము కాదు. సంక్షేమ రాజ్యములో, పాలనాధికారము యొక్క పాలనా విధులు ఎప్పటికి విస్తృతమైనవే., వాటి పరిధిలో అనేక సాంఘిక మరియు ఆర్థిక కార్య కలాపములు

మిళితమై యుండును. అందుచేత, కార్య నిర్వహణాధికారము, అనేక శాఖా పరమైన ఉత్తర్వులు జారీచేయుట ద్వారా, ఖాళీలను పూరించును . రాష్ట్రము యొక్క కార్య నిర్వహణాధికారము రాష్ట్రము యొక్క రాష్ట్ర శాసన మండలి యొక్క సంబంధిత అధికారములతో సహ వ్యాపకము. వేరే రీతిలో చెప్పాలంటే, ఒక విషయంపై రాష్ట్ర శాసన సభ చట్టము చేయు అధికార పరిధి కలిగి ఉన్నట్లయితే, రాష్ట్ర కార్య నిర్వహక సభ కూడా నిబంధనలు చేయవచ్చును మరియు సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయవచ్చును, కానీ అట్టి ఉత్తర్వులు రాజ్యాంగ పరిమితులను అధిగమించరాదు. ఒక అంశముపై శాసన మండలి చట్టము చేసినట్లయితే అటువంటి పాలన సంబంధిత నిబంధనలు / లేక ఉత్తర్వులు ఆచరణలోనికి రావు. ఆ విధంగా తేదీ. 16-11-1951 నాటి ప్రభుత్వ ఉత్తర్వులలో పరిపాలనా సంబంధిత ఆదేశములు ఉన్నవనే కారణముతో హైకోర్టు త్రోసి పుచ్చుట సమర్ధనీయము కాదు.''

13. రాష్ట్ర ప్రభుత్వము యొక్క పరిపానాధికారము, రాజ్యాంగములోని నిబంధనలు లేక ఎటువంటి చట్టమునకు వ్యతిరేకము కానపుడు , దానికి పరిమితులు ఏర్పరచ కూడదని , బిశంభర్ దయాల్ చంద్రమోహన్ మరియు ఇతరులు మరియు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రము ((1982) 1 ఎస్.సి.సి.39 ) మరియు ఇతరులు కేసులో నిర్ణయించబడినది. కోర్టు ఈ క్రింది విధంగా తీర్మానించినది :

" 20.............. రాజ్యాంగములోని నిబంధన 73 మరియు 162 యొక్క పరిధి విషయంలో ప్రధాన న్యాయమూర్తి, ముఖర్జీ, రామ జవాయ కపూర్ మరియు పంజాబ్ రాష్ట్రము (ఎ.ఐ.ఆర్.1955ఎస్.సి.549: (1955)2 ఎస్.సి.ఆర్. 255: 1955 ఎస్.సి.జె., 504) వివాదంలో వ్యవహరించుట జరిగినది. ఈ రెండు నిబంధనలలో, పరిపాలనా విభాగం యొక్క విధులు , గూర్చి నిర్వచనం గాని , న్యాయపరం గా పరిధికి లోబడి వచ్చు విధుల యొక్క విస్తృతమైన వివరణలు గాని , లేవు , అని పరిశీలనలో తెలిపినారు. " సామాన్యంగా శాసన సంబంధిత మరియు న్యాయ పరమైన విధులు తీసివేయగా మిగిలిన ప్రభుత్వ విధులు అంతర్లీనంగా, పరిపాలనాధికారముతో, ఉండును." కార్య నిర్వహణ విధులలో వివిధ రకములు , తరగతుల యొక్క అనంతమైన లెక్కింపు యొక్క అవకశ్యకత గాని సాధ్యము గానీ కాదు ఎందువలన అనగా అందు సిద్ధాంత రూపకల్పన , దాని అమలు ఇమిడి ఉండును . వేరు మాటాలలో చెప్పాలంటే , రాష్ట్రము తన కార్య నిర్వహణాధికారము యొక్క వినియోగములో కర్తవ్యమునకు కలుపబడినది. రాజ్యాంగములోని, లేక ఏదేని చట్టములోని నిబంధనలకు , రాష్ట్ర ప్రభుత్వము , వ్యతిరేకించనప్పుడు, కార్య నిర్వహణాధికారము యొక్క వైశాల్యం మరియు విస్తరణలను కుదించలేము. ఒక ప్రత్యేక విషయం పై చట్టము లేని సందర్భంలో ప్రభుత్వము , పాలన సంబంధిత నిర్ధేశములు లేక చనలు, ఆ విషయములో శాసన సభ చట్టము చేయు పర్యంతము జారీ చేయవచ్చును. లేని పక్షంలో పాలనా నిర్వహణ స్థంభించిపోవును. "

14. శ్రీ కె. సంపత్ కుమార్ , ఆయన పదవీ విరమణ తదుపరి , తొలుత ఒక సంవత్సర కాలము కొరకు పునర్నియమించబడినారు. ఆయన రాజ్యాంగములోని ఆర్టికల్ 16 యొక్క ఖచ్చితమైన అమలుకు ఆదేశించు సివిల్ పోస్టులో తొలిసారి నియమితుడు కాబడలేదు. పదవీ విరమణకు ముందు, నియమితుడై, బాధ్యతలు నిర్వర్తించునపుడు, ఆయన అన్ని పరిమితులు దాటినారు. అట్టి రాష్ట్ర ప్రభుత్వ పునర్నియామకము, భారత రాజ్యాంగము , ఆర్టికల్ 162కు కట్టుబడి , రాష్ట్ర ప్రభుత్వమునకు ప్రసాదించిన అధికార వినియోగము ద్వారా జరిగినది. అటువంటి రాష్ట్ర పాలనా సంబంధిత అధికారములో, ఏ ఇతర చట్ట సంబంధిత నియమోల్లంఘన జరుగలేదు: అందుచేత ఇటువంటి పునర్నియామకము, చట్ట సంబంధిత నియమములు , మరియు నిబంధలనకు అనుబంధముగా మాత్రమే గాని , వాటి స్థానము ఆక్రమించుటకు కాదు. అందువలన , రాష్ట్ర ప్రభుత్వము ఆయనకు ప్రసాదించిన అధికార వినియోగములో , శ్రీ కె. సంపత్ కుమార్ , జాయింట్ డైరెక్టరుగా , అవినితి నిరోధక శాఖలో బాధ్యతలు నిర్వర్తించినారు.

15. తదుపరి, శ్రీ కె.సంపత్ కుమార్ , అవినీతి నిరోధక శాఖలో జాయిట్ డైరెక్టరుగా బాధ్యతలు నిర్వహించునపుడు, ఆయన చర్యలు, తన పదవి యొక్క విధులకు, అధికారములకు లోబడి ఉండి, ప్రజాహితము కొరకే గాని , తన స్వలాభము కొరకు కాదని , మేము గుర్తించినాము. అందువలన, ఈ విషయంలో అధికారిగా ఆయన చేపట్టిన చర్యలు క్రమబద్ధమైనవిగా స్వీకరించబడినది. ఈ కోర్టు **గోకరాజు గంగరాజు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము** ((1981) 3ఎస్.సి.సి.132) గా ప్రచురించబడిన తీర్పులో ఈ క్రింది విధంగా నిర్ణయించబడినది :

" 17. అందుచేత , డిపాక్టో న్యాయమూర్తి అనువారు, కేవలం చొరబాటు దారు లేక దురాక్రమణదారు కాదు , కానీ, చట్టబద్ధమైన పదవి రూపములో అధికారంలో ఉంటారో , ఆయ నియామకాము దోష పూరితమైనప్పటికి తదుపరి దోష పూరితమని గుర్తింపబడవచ్చును. ఆఫీసులో ఆయన హోదా ఎటువంటి దోష పూరితమైనా , ఆయన ఆఫీసు సంబంధిత అధికారము మరియు విధులతో నింపబడి ఉన్నప్పుడు ఆయన వెలువరించిన తీర్పులు మరియు ఆయన తీసుకున్న చర్యలు , చట్ట వ్యతిరేకమైనప్పటికి, అదే విధంగా వాటికి , దిజూర్ : న్యాయమూర్తి ప్రకటించిన తీర్పులు ఆయన తీసుకున్న

చర్యలకు ఉండు సార్ధకతనే కలిగి ఉండును. అనవసర అయోమయం నుండి మరియు అనంతమైన దుశ్చర్యను నిరోధించుటకు అవసరమైనందున అటువంటి డిఫాక్టో సిద్ధాంతము పుట్టినది ...............

19. క్రిమినల్ ప్రోసిజర్ కోడ్, సెక్షన్–9 మరియు, రాజ్యాంగము, ఆర్టికల్ 21 ఆధారంగా శ్రీ. ఫాడ్కే సమర్పించిన వాదనలకు , మా దృష్టిలో డిపాక్టో సిద్ధాంతము సమాధానము ఇచ్చును. ఏ న్యాయమూర్తులైతే ఒక కేసులో ఒక అప్పీలును తిరస్కరించి మరి వేరొక కేసులో ముద్దాయిని శిక్షార్హుడిని చేసినారో, వారు కేవలం చొరబాటు దారు గాని , ఆక్రమణ దారు కానీ కాలేరు , కానీ వారు న్యాయమూర్తి విధులలో కర్తవ్యములు , చట్టబద్ధమైన పదవీ రూపములో విధులను నిర్వహిస్తున్నారు. న్యాయమూర్తులు నిర్వహించు ఆఫీసుతో మనకు నిమిత్తము కానీ ప్రత్యేక అధీకృత ఉద్యోగితో, మనకు సంబంధము లేదు. ఆఫీసు చట్ట బద్ధముగా సృష్టించబడినపుడు అధీకృత అధికారి చట్ట బద్ధముగా నియమించబడినప్పటికీ, అది సంగతమైనది కానే కాదు. ఒక వ్యక్తి సెషన్స్ జడ్జిగా లేక అసిస్టెంట్ సెషన్స్ జడ్జిగా నియమితుడైనపుడు , ఆయన సెషన్స్ కోర్టులో , ఆయన సెషన్స్ కోర్టు యొక్క అధీకృత పరిధిలో వ్యవహరించునపుడు ఆయన తీర్పులు , మరియు ఉత్తర్వులు, అట్టి సెషన్స్ కోర్టువిగా ఉండును. అటువంటి కోర్టు నందు ఆయన నియామకము చెల్లనిదిగా ప్రకటించబడినప్పటికి , సెషన్సు కోర్టు యొక్క తీర్పులు మరియు ఉత్తర్వులు అమలు కొనసాగును. ఆ ప్రకారంగా మాత్రమే , చట్టము నిర్దేశించిన పద్ధతి అనుసరించ లేదని ఎన్నటికీ చెప్ప జాలము.ఆ సందర్భంలో మాత్రమే చట్టము నిర్దేశించిన పద్ధతి అనుసరించన్పటికి , కోర్టు ఏర్పాటే సవాలు చేయబడినప్పుడు, అట్టిది వేరే విషయమై ఉండును. ప్రస్తుత కేసులలో, అటువంటి పరిస్థితితో మనకు సంబంధము లేదు. అందుచేత , విజ్ఞులైన న్యాయవాది వాదనలలో ఎటువంటి పస మాకు కనుపించలేదు. "

16. పైన పేర్కొన్న తీర్పు , **పులిన్ బిహారీ దాస్ మరియి కింగ్ ఎంపరర్** (1911.ఎస్.సి.సి.కాల్ 159: (1911–12) 16 సి.డబ్లియు.ఎన్. 1105 ) తీర్పుపై ఆధారపడి , న్యాయమూర్తి ముఖర్జీ ఈ క్రింది విధంగా తీర్మానించినారు :–

" అధికారులు, వారు వహించియున్న??? పరిధికి లోబడి డిపాక్టో – అధికారులు, వారి ప్రజలు లేక మూడవ వ్యక్తి శ్రేయస్సు కొరకు మరియు వారి స్వంత లాభము కొరకు కాకుండా తీసుకున్న చర్యలు సాధారణంగా చెల్లదగినవే మరియు డెజూర్ అధికారుల చర్యలే అనునట్లుగా బద్దులు కావాల్సిందేనను సిద్ధాంతము , సంవత్సరిక పుస్తకములు వంటి అతిపూర్వకాలానికి చెందినవి , మరియు

ఎటువంటి మినహాయింపు లేకుండా , అనేకానేక తీర్పుల ద్వారా ధృడ పర్చబడినది. చట్టము ప్రతివాదముతో ఖండించబడిన అధికారము అనుకూల పక్షము కనుక వాస్తవాధికారము డిఫాక్టోని , మాత్రమే కానీ (డిజూర్) అధికారి చర్యలు సరియైనవి కావు. ( అబ్రిడ్జిమెంట్ , టి.ఐ.ట్, ఆఫీసర్స్ మరియు ఆఫీసర్స్ జి. 4). వైనర్ , చెప్పేది ఏమంటే " డిజూర్ కాకుండా డిఫాక్టో అధికారి చర్యలు మంచివే , ఎందుకనగా చట్టము, ప్రతివాద – ఖండిత అధికారి పక్షము వేస్తే ఉన్నది. " డిఫాక్టో సిద్ధాంతము వర్తించుటను కలిగియున్న కేసులను నిర్ణయించుటలో వేయు ప్రశ్న , అది రూలుగా కాదు, సవాలు చేయబడిన చర్యలు డిఫాక్టో అధికారివని భావించిన అది చెల్లదగినవేనా అనీ , టైటిల్ ప్రశ్నించబడినా , లేకా నిజంగానే డిఫాక్టో అధికారేనా. అనే ప్రశ్నలు కలుగును.

XXX XXX XXX XXX XXX XXX

అన్ని అర్హతలు లేక పరిమితులు లోబడి , డీఫాక్టో సిద్ధాంతము వర్తింప వచ్చునా అను దానిపై విసృత దర్యాప్తు , ప్రస్తుత ఉద్దేశమునకు అవసరము లేదు.సంగ్రహంగా విషయము ఏమనగా , డిఫాక్టో సిద్ధాంతము చట్టములోనికి ఒక యోచనగా చేర్చబడినది , మరియు, చట్టబద్ధమైన అధికారులు కాకుండానే , వ్యక్తి యొక్క అధికారిక బాధ్యతలు క్రింది అధికారిక చర్యలు , మరియు అందు వ్యక్తి శ్రేయస్సు చేరియున్నట్లయితే అటువంటి ప్రజా శ్రేయస్సు కాపాడుట అవసరము. ఈ సిద్ధాంతము చట్టము యొక్క అధికృత కాపాడుట మరియు విసృతంగా శాంతి మరియు క్రమ పద్ధతిని సుస్థిర పర్చుటకు అవసరము ఎవరైనా ఒక వ్యక్తి లేక వ్యక్తుల సంస్థ అతనికి లేక వారికి రాష్ట్ర ప్రభుత్వమునకు అవిధేయత , ఎవరి ద్వారా వారు అనేక అధికారములు వినియోగించినా అటువంటి వారిక , వారి ఇష్టానుసారంగా , అక్రమమైన లేక అస్థిత్వము లేక లోపభూయిష్టమైన మూల పత్రము వంటి వాటి ఆధారముపై వారి అధికారమును పరోక్షముగా సవాలు చేయుట అనుమతించినచో , అవిధేయతకు , అత్యంత □□□□□రమైన అస్తవ్యస్తతను ప్రోత్సాహ పరచును. సమాజము యొక్క మంచి వ్యవస్థ మరియు శాంతి కొరకు వారి అధికారమును , వారి హక్కును క్రమ పద్ధతిలో వారి హక్కును , ప్రత్యక్షంగా దర్యాప్తు చేయబడు వరకు మరియు నిశ్చయింపబడు వరకు , తప్పక సమర్థింపవలెను. ( స్కాడింగ్ మరియు లోరెంట్ [???] మరియు నార్టన్ మరియు శేల్బి కంట్రీ ( 118 యూ.ఎస్.425 (1886) లోని గమనింపులు చూడుము.) మా సమక్షానికి వచ్చిన వాజ్యంలో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ నందలి సెక్షన్ 196 రీత్యా డిఫాక్టో స్థానిక ప్రభుత్వంచే అనుమతింపబడినది , డిఫాక్టో సెషన్స్ జడ్జి వాజ్యం యొక్క అధికారిక జోక్యం చేసుకున్నారు. నా అభిప్రాయంలో స్థానిక ప్రభుత్వం అక్రమంగా ఏర్పడినదను ఆరోపణల పైన మరియు సెషన్స్ జడ్జి అక్రమంగా నియమింపబడ్డారని , దోషిత్వ నిర్ణయము యొక్క చట్ట బద్ధతను

పరోక్షంగా ప్రశ్నించుటకు అప్పీలు దారులకు స్వేచ్ఛ లేదు తత్ఫలితంగా , విచారణ యొక్క చట్ట బద్ధతను ప్రతి హతం చేసిన మొదటి ఆధారము తప్పక తిరస్కరింప బడవలసిందే.''

17. పైన చెప్పిన విధంగా నిక్షిప్తము చేయబడిన డిఫాక్టో సిద్ధాంతము పాలనా సంబంధిత నియామక సందర్భరంలో కూడా పుష్పదేవి ఎమ్. జాటియా మరియు ఎమ్. ఎల్. వధవన్ , అడిషనల్ సెక్రటరీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు. ((1987) 3 ఎస్.సి.సి.367 ) కేసులో ప్రచురితమైన తీర్పులో , ఈ కోర్టు పునరుద్ఘాటించినది. ఈ కేసులో ఆయనను నిర్బంధించుట అవసరమని తృప్తి చెందిన మీదట సబ్ – సెక్షన్ (1) సెక్షన్ 3 , కన్స్ ర్వేషన్ ఆఫ్ ఫారిన్ ఎక్స్ చేంజ్ మరియు ప్రివెన్షన్ ఆఫ్ స్మగ్లింగ్ యాక్టివిటీస్ ఏక్టు 1974కి లోబడి ప్రభుత్వ ఉత్తర్వులు ద్వారా , మోహన్ లాల్ జాటియాను , భారత ప్రభుత్వ అదనపు కార్యదర్శి నిర్బంధించినారు. ఇక్కడ అదనపు కార్యదర్శి ఆర్.సి. సింగ్ అను ఒకతను రికార్డు చేసిన విషయములపై ఆధారపడినారు , కానీ అప్పీలుదారుడు, ఫెరా క్రింద ఆయన యన్ఫోర్స్ మెంట్ " గెజిటెడ్ ఆఫీసరు " కాదని , అందువలన ఆయన రికార్డు చేసిన విషయములపై తనను నిర్బంధించుటకు ఆధారపడరాదని పోరాడినారు. అది చర్చించబడినది:

" 17. ఏది ఏమైనా , ఆర్.సి.సింగ్, ఆఫీసు చిహ్నాన్ని ధరించి ఉన్నారని, మరియు ఫెరా, సెక్షన్ 40(1)కి లోబడి ఎన్ఫోర్స్ మెంట్ గెజిటెడ్ ఆఫీసరుగా విధులు , కర్తవ్యములు నిర్వహించుటకు ఉద్దేశించడినారని, మరియు అందువలన డిఫాక్టో సిద్ధాంతము ఆకర్షింపబడినదని , తదుపరిగా విజ్ఞ న్యాయవాది, వాదన చేసినారు. అనవసర గందరగోళము మరియు దుశ్చర్య నివారణకు అవసరము, మరియు ప్రజా యోచనగా పుట్టినదను డిఫాక్టో సిద్ధాంతము ప్రతిపాదించిన , ఈ కోర్టు యొక్క గోకరాజు గంగరాజు మరియు స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ [( 1981 ) 3ఎస్.సి.సి. 132 : 1981 ఎస్.సి.సి (3) 652: (1981) 3 ఎస్.సి.ఆర్ 474 ] అను కోర్టు యొక్క తీర్పులపై ఆధారపడినారు. వేరు మాటాలలో చెప్పాలంటే , ఎక్కడ ఒక ఆఫీసరు , చట్టప్రకారం వ్యవహరిస్తారో అక్కడ ఆయన చర్యలు చెల్లుబాటుకు సంబంధించి , ఆయన నియామకము జరిగిందనేది సంగతము కాదు , అని ఆయన వాదించినారు.

18 ఈ అధికార పరిధిలో , అధికారుల చర్యలలోని క్రమబద్ధత అను భావన ఉన్నది. మరియు దానికి ఎవరు తీవ్ర వ్యతిరేకతతో ఉంటారో, రుజువు చేస్తే బాధ్యత వారిపై ఉండును అను దృష్టి కోణమునకు మేము అనుకూలముగా ఉన్నాము. ఫెరా సెక్షన్ 40(1)యొక్క భావమునకు లోబడి, ఆర్.సి.సింగ్ , ఎన్ఫోర్స్ మెంటుకు చెందిన గెజిటెడ్ ఆఫీసరు కాదను వివాదాంశము , తరువాత వచ్చిన ఆలోచనే కాక, మొత్తముగా అపోహ పడుట వంటిది : యాక్టు క్రింద ఎన్ఫోర్స్ మెంటు ఆఫీసరుగా ఆర్.సి.సింగ్ నియామకము యొక్క చెల్లుబాటు ప్రశించ జాలము.....

20.......... ఎక్కడైతే చట్ట ప్రకారంగా ఆఫీసు ఉన్నచో , అక్కడ ఆఫీసరు నియామకము ఏవిధంగా జరిగిందనేది , ఆయన చర్యలకు సంబంధించిన వరకు అది లెక్కించదగిన విషయము కాదు. ఆయన అధికారిక చిహ్నం ధరించి యున్నారు.మరియు ఆయన బాధ్యతలు నిర్వహించు చున్నారనేది చాలు. డిఫాక్టో సిద్ధాంతము క్రింద అటువంటి వ్యక్తుల అధికారిక చర్యలు ప్రజా యోచన మరియు చట్ట పరమైనవిగా గుర్తించబడినవి , అనవసర గందరగోళము మరియు అనంతమైన దుశ్చర్యలను నిరోధించుటకు అవసరము మరియు అందు కొరకే డిఫాక్టో సిద్ధాంతము కలదు. శ్రేయస్సు కాపాడు యోజన , ఆవశ్యకత, దృష్ట్యా ఈ సిద్ధాంతము జత చేయబడినది , చిన్నప్ప రెడ్డి , జె. గోకరాజు గంగ రాజు (1981) 3 ఎస్.సి.సి. 132 : 1981 ఎస్.సి.సి. (క్రి) 652: (1981) 3 ఎస్.సి.ఆర్474) తీర్పులో వివరించినారు. ”

18. కొనసాగింపుగా, ఖచ్చితమైన న్యాయ నిర్దేశము లేకుండా , ఆఫీసరు విధులు నిర్వహించు , మరియు ఆఫీసరు హోదాలో ఆఫీసు బాధ్యతలు నిర్వర్తించు వ్యక్తులు , వారి విషయంలో చిక్కుకున్న వ్యక్తులు మరియు ప్రజా శ్రేయస్సు కాపాడు యోచన విషయముగా : డిఫాక్టో సిద్ధాంతము జత చేయబడినదని, కేరళ హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం **పి.ఎస్. మెనన్ వి. మరియు స్టేట్ ఆఫ్ కేరళ** (ఏ.ఐ.ఆర్. 1970 కేర్ 165 ) ప్రకటించబడిన తీర్పులో నిర్ణయించుట జరిగినది. ఈ ఆఫీసర్లు డిజూర్ కాకపోవచ్చునుని, కాని ప్రత్యేక పరిస్థితుల అధికారము వలన , వారి చర్యలు ప్రజా యోచన దిశగా చెల్లదగినదిగా పరిశీలింపబడవలెనని, చెప్పబడినది.

19. పి. మహమణి మరియు తమిళనాడు మాగ్నెసేట్ , లిమిటెడ్ , సేలం మరియు ఇతరులు (1993) 2 ఎల్ .ఎల్.ఎన్.353)అను ఇంకొక ద్విసభ్య ధర్మాసనం తీర్పులో , మద్రాస్ హైకోర్టు , క్రింది విధంగా నిర్ణయించినది :

“ 12. డిఫాక్టో అధికారి , హక్కు లేనప్పటికీ కొంత వరకు లేక ఆఫీసు హక్కు కలిగి మరియు స్వల్ప కాలానికి ప్రభుత్వ సమ్మతితో , హక్కు లేనప్పటికీ తన బాధ్యతలు నిర్వర్తించుదురు. మరియు ప్రభుత్వ సమ్మతి లేకుండా , ఎవరు ఆఫీసు బాధ్యతలు నిర్వర్తించుటకు ప్రయత్నించునో, అటువంటి వారు ఒక చొరబాటు దారుడు. చొరబాటు దారుని యొక్క చర్యలు , గుర్తించుట లేక గౌరవించు బాధ్యతకు ఎవరు లోబడ నక్కరలేదు , మరియు అన్ని న్యాయపరమైన యోచనలకు పూర్తిగా చెల్లదు. వ్యవస్థ మరియు క్రమబద్ధత కొరకు , మరియు ప్రజా వ్యవహార నిర్వహణలో గందరగోళ నివారణకు మరియు వ్యక్తిగత హక్కుల పరి రక్షణ ఉద్దేశ్యము కొన్ని ప్రత్యక్ష ఉత్తర్వుల వ్యవస్థాపన ద్వారా తప్ప డిఫాక్టో అధికారుల చర్యలను ప్రశ్నించుటలో

నిరోధింపబడవు. మిగిలిన అన్ని సందర్భములలోను , డిఫాక్టో అధికారి చర్యలు , ఆయన అధికారిగా ఆఫీసు కల్గియుండు హక్కుతో అనుమతింపబడినపుడు , అది అంతే చెల్లదగినవి మరియు ప్రజల యొక్క మరియు మూడవ వ్యక్తుల రక్షణ కొరకు అదే న్యాయ పరమైన పరిణామములు వాటి నుండి వెలువడను సంక్షిప్త భావ వ్యక్తీరణలోని ఒక ముఖ్యమైన న్యాయ సిద్ధాంతము ఉన్నది. అది ఏమనగా డిఫాక్టో అధికారి చర్యలు పరోక్షంగా ప్రశ్నించబడవు. ఆఫీసు యొక్క నిజమైన ఉద్యోగి కానప్పటికి ఆయన ఆఫీసు హక్కు అధికారి అగును , ఇక ఏ మాత్రము అతను అక్రమణదారుడు కాదు , కాని అతను చట్టబద్ధమైన అధికారము కలిగి ఉండును. చట్ట బద్ధమున ఆఫీసరు , కాకుండానే , ఆఫీసు బాధ్యతలు నిర్వహించుటలో వారి అధికారిక చర్యల వలన ప్రజలు మరియు వ్యక్తి యొక్క శ్రేయస్సు కలిగి ఉండునో , డిఫాక్టో సిద్ధాంతము చట్టములోనికి యోచన విషయము మరియు ఆవశ్యకతగా పరిచయము చేయబడినది. ఈ సిద్ధాంతము, వాస్తముగా చట్టము యొక్క ఆధిక్యత మరియు బహుళముగా సమాజములో శాంతి మరియు క్రమ శిక్షణ , సుస్థిర పర్చుటకు అవసరము. ఎవరైనా వ్యక్తి లేక వ్యక్తుల సమూహము , అతనికి లేక వారందరికి , ఎవరి ద్వారా వారు అనేక అధికారములు వినియోగించినారో అటువంటి వారిని, క్రమము కాని , అస్థిత్వము , లేక లోపపూరితమైన మూల పత్రముల ఆధారముపై , పరోక్షముగా వారి అధికారమును ప్రశ్నించుటకు, అనుమతి ఇచ్చినచో అవిధేయతను, ఘోరమైన అవ్యవస్థను ప్రోత్సహించును. కొంత క్రమపద్ధతిలో వారి హోదా , ప్రత్యక్ష దర్యాప్తు నిశ్చయింపబడు వరకు, సమాజములోని శాంతి భద్రతల కొరకు , వారి అధికారము సమర్ధింపబడవలసినదే. ఒక వ్యక్తి చట్టబద్ధమైన అధికారము కల్గియున్నప్పుడు , ఆయన హోదాలో ఎటువంటి లోపమున్నప్పటికి , చట్ట విరుద్ధంగా ఆఫీసు అధికారము మరియు విధులు కల్గియుండిన , ఆయన చేపట్టిన చర్యలు డిజూర్ అధికారి చర్యల యొక్క సార్ధకతే కలిగి ఉండును. డిఫాక్టో అధికారి యొక్క లోపపూరితమైన నియామకమును ఆయన కక్షిదారిగా ఉన్న న్యాయ నిర్ణయములను ప్రత్యక్షంగా ప్రశ్నింప వచ్చును , కాని ఆయనకు సంబంధి ంచని, వర్తించని వివాదములలో గాని , లేక ఇద్దరు కక్షిదారుల మధ్య వివాదములపై ఆయనను ప్రశ్నించుటకు అనుమతింప వీలు లేదు. ఆయనను విధుల నుండి తొలగింపుకు మరియు ఆయనపై క్రమశిక్షణ చర్యలు చేపట్టుటకు నిర్ణయించిన డైరెక్టర్ల సమావేశంలో, రెండవ ప్రతి వాదియైన శ్రీ మాధవన్ నాయరుకు అధ్యక్షత వహించు అధికారం లేదని చెప్పుచున్న కారణముల రీత్యా రిట్ పిటిషనర్ వాదనను, విన జాలాము. ”

**20. వీరేంద్రకుమార్ గౌతమ్ మరియు ఇతరులు మరియు కరుణానిధన్ ఉపాధ్యాయ మరియు ఇతరులు.** (2016) 14 ఎస్.సి.సి. 18), అను ఇటీవల ప్రచురితమైన సుప్రీం కోర్టు తీర్పులో, డిఫాక్టో సిద్ధాంతము పునరుద్ఘాటింపబడినది.

**21.** అందుచేత, ప్రభుత్వము ప్రసాదించిన అధికారమునకు లోబడి , శ్రీ కె. సంపత్ కుమార్ , అవినీతి నిరోధక శాఖలో, జాయింట్ డైరెక్టరుగా, బాధ్యతలు నిర్వర్తించునట్లు గుర్తించినాము. ఆయన తన స్వంత లాభం కొరకు కాకుండా ప్రజా ప్రయోజనం కొరకు ఆయన బాధ్యతలు నిర్వర్తించు సమయంలో, సి.హెచ్. సుధాకరుకు అధికారము జారీ చేసినారు. అందుచేత అటువంటి అధికారిక ఉత్తర్వు, చెల్లదగినది, డిజూర్ అధికారి చర్యయే అన్నట్లు గానే బద్ధులై ఉండవలెను.

22. మేము ఇంకా గుర్తించి నదేమంటే , కోడ్ నందలి సెక్షన్ 482 క్రింద , కార్యకలాపము రద్దు కొరకు వచ్చిన దరఖాస్తు నిర్ణయించు సందర్భంలో హైకోర్టు , శ్రీ కె. సంపత్ కుమార్ యొక్క నియామకము యొక్క స్వభావము పై వ్యాఖ్యానించకుండా ఉండవల్సినది , ఎందుకనగా, పైన చెప్పిన దరఖాస్తు తీర్మానించు సందర్భంలో అటువంటి ప్రశ్న హైకోర్టు అధికార పరిధిలోనిది కాదు.

23. శ్రీ కె. సంపత్ కుమార్ , సి.హెచ్. సుధాకరుకు అధికారము ఇచ్చినారు , రెండవ వ్యక్తి , ఏక్టు క్రింద, సెక్షన్ 17 క్లాజు (సి)కి లోబడి , దర్యాప్తు జరిపి , తుది నివేదిక సమర్పించినారు. చట్టములో యోచన చేసినట్లుగా దర్యాప్తు జరుగ లేదని చెప్పజాలము. అందువలన సి.హెచ్. సుధాకర్ అధీకృత అధికారి, చట్టము నేరములు మరియు సెక్షన్ 13(1)(ఇ) క్రింది నేరములతో కూడా దర్యాప్తు చేయుటకు, నివేదిక సమర్పించుటకు అధికారము పొందినవాడు.

24. మరియొక ప్రకటనలో హైకోర్టు, సమాచారకర్త మరియు దర్యాప్తు అధికారి ఒక్కరే కాలేరని రికార్డు చేసినారు. అటువంటి ప్రకటనకు , సి.హెచ్. సుధాకర్ , సమాచార కర్త , మరియు దర్యాప్తు చేపట్టిన వారు రెండు తానే కావటం, అను దాని పై ఆధార పడిరి. న్యాయమైన విచారణకు న్యాయమైన దర్యాప్తు పునాది వంటిది, సమాచారకర్త మరియు దర్యాప్తు చేయు వ్యక్తి ఒకరే కాకూడదను సూత్రము వలన ఈ కోర్టు యొక్క **మోహన్ లాల్ మరియు స్టేట్ ఆఫ్ పంజాబ్** ((2018) 17 ఎస్.సి.సి. 627) కేసులో ప్రచురితమైన తీర్పు పరిగణలోనికి హైకోర్టు తీసుకున్నది.

25. పేర్కొనబడిన తీర్పు రాబోవు కాలానికిగా చెప్పబడినది వీరేందర్ కుమార్ మరియు స్టేట్ ఆఫ్ హిమాచల్ ప్రదేశ్ (2019 ఎస్.సి.సి. ఆన్ లైన్ ఎస్.సి. 170) గా ప్రచురితమైన తీర్పులో ఈ కోర్టు ఈ క్రింది విధంగా సంక్షిప్త పరచినది :

> " 18. నేర సంబంధమైన న్యాయము అందించు వ్యవస్థ, కేవలం నేరస్థుడి ప్రయోజనం కొరకు ఒకే పక్షాన దారి మళ్లుటకు అనుమతించరాదు. అందుచేత నేర సంబంధిత న్యాయము అందించు వ్యవస్థ, నిందితునకు మరియు ప్రాసిక్యూషన్ మధ్య హక్కుల సమతుల్యత ఉండవలెను (పైన చెప్పిన) మోహన్ లాల్ కేసులో నిర్దేశించిన న్యాయము, దానికి

పూర్వము, అభియోగములలో, నిర్దోషిగా నిర్ణయించుటలో అన్ని పరిశీలనతో సంబంధం లేకుండా, దానిని మూల ఆధారముగా అనుమతించరాదు. అందుచేత (పైన చెప్పిన) మోహన్ లాల్ కేసులో న్యాయమునకు పూర్వకాలములో అపరిష్కృతముగా ఉన్న, నేర సంబంధిత అభియోగములు, విచారణలు మరియు అప్పీళ్లు, ప్రతి కేసు వాటి, వాటి వాస్తముల ఆధారముగా కొనసాగును ".

26. అందుచేత, ముద్దాయి – అధికారిపై న్యాయపరమైన చర్యలు కొట్టి వేస్తూ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులు, ప్రమానములతో సమర్ధనీయము కాదని , ఆక్రమములో త్రోసి పుచ్చబడినవని తెలుసుకున్నాము. ఆ ప్రకారంగా ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలు సానుకూలంగా స్వీకరించినాము మరియు, చట్ట ప్రకారము తదుపరి చర్యలు కొరకు , వాజ్యము , ట్రయల్ కోర్టుకు త్రిప్పి పంపబడినది.

14. ముద్దాయి – అధికారి , గురు కృష్ణ కుమార్ దాఖలు చేసిన అప్పీలులో విజ్ఞుడైన సీనియర్ న్యాయవాది నేరము నమోదు చేయుటకు ముందు , ప్రాధమిక విచారణ ఆదేశిక విధానమని , చాలా తీవ్రంగా వాదించినారు. లలితా కుమారి మరియు గవర్నమెంట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ మరియు ఇతరులు ((2019) 7 ఎస్.సి.సి. 515 ) మరియు స్టేట్ బై కర్నాటక లోకాయుక్త పోలీసు స్టేషన్ బెంగుళూర్ మరియు ఎమ్.ఆర్. హిరేమధ్ (2014) 2 ఎస్.సి.సి. 1 ) కేసులో ప్రచురితమైన తీర్పులను సూచన చేయుట జరిగినది.

27. లలితా కుమారి కేసులో , ప్రాధమిక దర్యాప్తు అవసరమని చెప్పుట జరిగినది , ముఖ్యంగా న్యాయ ప్రక్రియ దుర్వినియోగం కాకుండుటకే గాని , ముద్దాయిల లబ్ధి కొరకు ఏవిధమైన హక్కు కలిగించుటకు కాదు , అని , కోర్టు అభిప్రాయపడినది. ఇక్కడ చేయబడిన వాదన ఏమంటే , నిందారోపణలోని నిజాయితీపై పోలీసు అధికారికు అనుమానమున్నట్లుయితే , ఆయన ప్రాధమిక దర్యాప్తు చేయవలసి ఉండును మరియు విచారించదగిన నేరముపై పిర్యాదు స్వీకరించిన మీదట , పిర్యాదులోని ముద్దాయిపై చేయబడిన ఆరోపణలు నమ్మదగినదేనని కొన్ని తగిన కేసులలో అట్టి అధికారి తనను తృప్తి పరచుకొనవలెను. ఆ ప్రకారంగా క్రింది విధంగా నిర్ణయించబడినది :

"73 స్మృతిలోని విభాగం 154 నందలి భాషలోని నిబంధనల ప్రకారం, విచారించదగిన నేరముపై అటువంటి ప్రాధమిక సమాచారం లేనప్పటికి , పోలీసు స్టేషన్ , నందలి ఇన్-చార్జ్ అధికారి , అటువంటి నేరము చేయూటపై అనుమానం ఉంటే తప్ప దర్యాప్తు చేయుటకు బాధ్యత బద్ధుడు ప్రతి విచారించదగిన నేరముపై చట్టప్రకారం త్వరితగతిపై దర్యాప్తు చేపట్టు నిర్ధారణే శాసన పరమైన ఉద్దేశ్యము, ఇది చట్ట పరమైన స్థితి కావటం వలన,తగిన నేరము జరుగుట గురించిన సమాచారము ఇవ్వబడినపుడు, ప్రధమ సమాచారము నివేదిక నమోదు చేయాలా వద్దా అను విషయంలో పోలీసుకు నివేదన లేక అభిమతము ఉండవలసినదను దానికి ఏ కారణము లేదు. ప్రతి విచారించ తగిన నేరము చట్టప్రకార o, ఖచ్చితంగా దర్యాప్తు చేయవలసినదే , మరియు ,నేరము పై చర్య ప్రారంభించుటకు, సృతి క్రింది విభాగము 154 లోబడిన మొత్తముఇవ్వబడిన , విచారించ తగిన

నేరము జరుగుట గురించిన సమాచారము పై ఎఫ్.ఐ.ఆరుగా నమోదు తప్పక చేయవలెను. ఫిర్యాదు, విచారించ తగిన నేరము యొక్క జరుగుటను గురించి తప్పకుండా వెల్లడించవలెను అనునది మాత్రమే స్మృతిలోని విభాగము 154 యొక్క అవసరమై ఉండును మరియు దర్యాప్తు యంత్రాంగమును చర్యకు ఉపక్రమించుటకు అది సరిపోవును. "

28. చర్యకు ఉపక్రమించ తగిన నేరము జరిగినదను సమాచారము కోడ్ లోని , విభాగము 154 , ప్రకారం ఎఫ్.ఐ.ఆర్. నమోదు అనునది కర్తవ్యాదేశమని , కోర్టు ముగింపు పలికినది మరియు అటువంటి సందర్భంలో ప్రాథమిక దర్యాప్తు అనుమతింపబడదు. ఈ కోర్టు ఈ క్రింది విధంగా అభిప్రాయ పడినది :

" 111. పై చర్చ దృష్ట్యా మేము, ఈ క్రింది రీతిగా నిర్ణయించాము :

i) చర్య తీసుకొన దగిన నేరము జరిగినదని వెల్లడించు సమాచారము పై ఎఫ్. ఐ. ఆర్. నమోదు కోడ్ లోని, విభాగము 154 రీత్యా, తప్పని సరి. అట్టి పరిస్థితిలో ప్రాథమిక దర్యాప్తు అవసరము లేదు.

ii) అందిన సమాచారము , చర్య తీసుకొనదగిన నేరము వెల్లడించనట్లయితే , మరియు దర్యాప్తు యొక్క అవసరమును తెలిపినట్లయితే , చర్య తీసుకొనదగిన నేరము వెల్లడించారా లేదా అను విషయం తెలుసుకొనుటను మాత్రమే ప్రాథమిక దర్యాప్తు చేయవచ్చును.

iii) దర్యాప్తు కనుక చర్య తీసుకొన తగిన నేరము జరిగినదని వెల్లడించినట్లయితే, ఎఫ్.ఐ.ఆర్. తప్పక నమోదు చేయాలి. ప్రాథమిక దర్యాప్తు ఏ కేసులో పూర్తి అగునో అట్టి సందర్భములో ఫిర్యాదును మూసివేసెదరు. అట్టి ముగింపు లిఖితమైనట్లుగా ఒక ప్రతిని వెంటనే మొదటి సమాచారకర్తకు ఒక వారము మించకుండా అందించవలెను. ఫిర్యాదును మూసివేయుటకు మరియు తదుపరి చర్యలు కొనసాగకుండుటకు సంక్షిప్తంగా కారణములు తప్పనిసరిగా వెల్లడించాలి.

iv) చర్య తీసుకొనదగిన నేరము వెల్లడించినట్లయితే , పోలీసు ఆఫీసరు నేరము నమోదు చేయు కర్తవ్యాన్ని తప్పించుకొనలేరు. తనకు వచ్చిన సమాచారము ప్రకారము చర్య తీసుకొనదగిన నేరముపై ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయని తప్పుడు అధికారులపై చర్యలు తప్పక తీసుకొనవలెను.

v) ప్రాథమిక దర్యాప్తు యొక్క ఉద్దేశ్యము అందిన సమాచారములోని సత్యా సత్యములను పరిశీలించుట కాదు , కానీ సమాచారము ఏవిధమైన చర్య తీసుకొనదగిన నేరమును వెల్లడించునా అని మాత్రమే దాని ఉద్దేశ్యము.

vi) ఏ రకమైన మరియు ఎటువంటి కేసులలో ప్రాథమిక దర్యాప్తు చేపట్టవలెను అనునది ప్రతీ ఒక్క కేసు యొక్క వాస్తవములు మరియు పరిస్థితులపై ఆధారపడి ఉండును. ప్రాథమిక దర్యాప్తు చేయదగిన కేసులలోని రకములు ఈ క్రింది విధంగా నున్నవి.

ఎ) వివాహ సంబంధిత తగాదాలు / కుటుంబ తగాదాలు

బి) వాణిజ్య సంబంధిత నేరములు

సి) వైద్య నిర్లక్ష్యపు కేసులు

డి) అవినీతి సంబంధిత కేసులు

29. ఈ కోర్టు , కేసులలో ప్రాథమిక దర్యాప్తు తప్పనిసరియని నిర్ణయించలేదని , తప్పక గుర్తించాలి, ఒక ప్రాథమిక దర్యాప్తు , వివాదములు / కుటుంబ తగాదాలు, వాణిజ్య నేరములు , వైద్య నిర్లక్ష్యపు కేసులు , అవినీతి కేసులు మొదలగు కేసులలో , చేపట్టవచ్చు. ఈ కోర్టు యొక్క **లలితా కుమారి** తీర్పులో , ప్రాథమిక దర్యాప్తు చేయకుండా , నిందితుని పై చర్యలు తీసుకొనరాదని , చెప్పలేదు.

30. **ఎమ్.ఆర్. హిరేమఠ్** కేసులో , కోడ్ లోని విభాగం 239 రీత్యా విడుదల దరఖాస్తుపై నిఘ కెమెరా సాక్ష్యముపై ఆధార పడుతూ ఎవిడెన్స్ ఏక్టు నందలి , సెక్షన్ 65బికి లోబడి , ధృవ పత్రము సమర్పించలేని కారణముగా ఈ కోర్టు ఉత్తర్వును త్రోసిపుచ్చినది. దర్యాప్తులు లాంఛనంగా మొదలు కాకుండానే, దర్యాప్తు అధికారి నిఘ కెమెరా ఇచ్చినట్లు ఒక వాదన లేవనెత్తబడినది. అటువంటి వాస్తవకత బలముపై, ముద్దాయి – ఆఫీసరు యొక్క తెలివైన న్యాయవాది , మిస్టర్ గురు కృష్ణకుమార్ , ప్రాథమిక దర్యాప్తు చేపట్టకుండానే ఎఫ్.ఐ.ఆర్. ధాఖలు చేయకుండవలసినదనే వాదన లేవనెత్తినారు. **ఎమ్.ఆర్. హిరేమఠ్** కేసులో, దర్యాప్తు అధికారి , పిర్యాదికి, నిఘూ కెమెరా అందచేసినపుడు ప్రాథమిక దర్యాప్తు సందర్భంలో , ఫిర్యాది సమర్పించిన సమాచారము , ఎఫ్.ఐ.ఆర్. దాఖలు చేయుటకు ఆధారము కాగలదని తెలుసుకొనుట దాని ప్రయోజనమని , తెలుసుకొనుటకు , ప్రాథమిక విచారణ అవసరమని చెప్పబడినది. కోర్టు ఈ క్రింది విధంగా అభిప్రాయ పడినది :-

" 23 ప్రస్తుత కేసులో తేదీ. 15-11-2016.లో ప్రతి వాదిని, ఫిర్యాది కలసినట్లు ఆరోపించబడినది. కలయిక సందర్భంలో , నిఘూ కెమెరాలో, ఒక సంభాషణ రికార్డు చేయబడినది. దానికి ముందు పిర్యాదికి , దర్యాప్తు అధికారి, నిఘూ కెమెరా అందచేయుట జరిగినది. ఈ దశ దర్యాప్తు ప్రారంభించుటను తెలియ చేయదు. ఆ దశలో , ప్రాథమిక దర్యాప్తులో, ఫిర్యాది ఇచ్చిన సమాచారము, ప్రాథమిక సమాచార నివేదిక దాఖలు

చేయుటకు ఆధారము కాగలదా అని తెలుసుకొనుట దాని ప్రయోజనము. వేరు మాటలలో చెప్పాలంటే, తేదీ. 15-11-2012 నాడు చేపట్టిన కసరత్తు, సమాచారము విచారించదగిన నేరమేనా అని, వెల్లడించునాయని తెలుసుకొనుట ప్రాధమిక దర్యాప్తు యొక్క ప్రయోజనము."

31. ఈ చెప్పబడిన తీర్పు ముద్దాయి – ఆఫీసరు యొక్క తెలివైన న్యాయవాదికి తోడ్పడదు . ఎఫ్.ఐ.ఆర్. నమోదు ముందు ప్రాధమిక దర్యాప్తు యొక్క అవశ్యకత ఉండి , దాని అవకాశము మరియు పరిధి ప్రతి కేసు యొక్క వాస్తవములు ఆధారముగా ఉండును. ప్రాధమిక దర్యాప్తు జరుపుటకు ఏర్పరచిన దానికి ఒక పరిమాణము గాని , పద్ధతి గాని లేదు. దాని ఉద్దేశ్యము , నేర సంబంధిత దర్యాప్తు క్రమం కేవలం , అది అల్పమైన మరియు సమర్ధనియము కాని పిర్యాదు పై చేపట్టబడలేదని, తప్పక ధృడ పర్చవలెను. **లలితా కుమారి** కేసులో పెట్టిన పరీక్ష కూడా దానిని తెలియచేయుచున్నది.

32. ప్రస్తుత కేసులో, ముద్దాయి – ఆఫీసరు యొక్క ఆదాయమునకు మించిన ఆస్తుల విషయంలో సేకరించిన సమాచారమును ఎఫ్.ఐఆర్. స్వయంగా చూపిస్తున్నది : మంచి లక్ష్యము మరియు న్యాయ పూర్వక చర్య యొక్క పెంపు కొరకు , అల్పమైన మరియు ఉద్దేశ పూర్వకమైన పిర్యాదుల వడపోత అనునది ప్రాధమిక దర్యాప్తు యొక్క ప్రయోజనము చర్య తీసుకొనదగిన నేరమును వెల్లడించు , స్పష్టమైన నేరారోపణలకు సంబంధించిన , పరిగణించదగు సమాచారము సమాచారకర్త వద్ద అందుబాటులో ఉన్నది. అందువలన , అటువంటి వెల్లడింపు వలన తృప్తి చెంది ఆయన అందుకున్న నమ్మదగిన సమాచారము పై , ఎట్టి దర్యాప్తు లేక ఎటువంటి విధానములో గాని , చేయకుండగానే , ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేసిన ఆఫీసరు, ముద్దాయి పై చర్య తీసుకొనవచ్చును. ప్రాధమిక దర్యాప్తు చేపట్ట లేదను కారణము మీద ఎఫ్.ఐ.ఆర్. రద్దు చేయవచ్చునని చెప్పలేము. ఎఫ్.ఐ.ఆర్. పూర్తిగా చదివిన తరువాత, ఎటువంటి నేరము వెల్లడికానపుడు మాత్రమే అటువంటిది చేయవచ్చును. ప్రచురితమైన ఈ కోర్టు యొక్క **స్టేట్ ఆఫ్ హర్యానా మరియు భజన్ లాల్** (1992 సుప్ప (1) ఎస్.సి.సి. 335 ) కేసులో, సూచన చేయబడిన , తీర్పు , ఇతర విషయములతో పాటు , ఈ విధంగా , అనగా , ఎఫ్.ఐ.ఆర్.లో గాని పిర్యాదులో గాని చేయబడిన ఆరోపణలు , వాటి సంపూర్ణతపై తీసుకున్నా, చూడగానే వాటిని నమ్మదగు ఎటువంటి నేరము లేక ముద్దాయి పై ఎటువంటి కేసు లేన్నప్పటికి మరియు ఎక్కడా వ్యక్తముగా నేర సంబంధిత చర్యలు , దురుద్దేశ్యముతో మరియు / లేక ఎక్కడ ద్రోహ బుద్ధితో చర్యలు చేపట్టబడినను , నిందితునిపై, ముందు , కక్ష సాధింపు ఉద్ధేశ్యంతో మరియు స్వంత , వ్యక్తిగత కక్షతో అతనిని ద్వేషించునని అట్టి కేసులో అభిప్రాయ పడినది

33. అందుచేత, లలితా కుమారి కేసులో ఆదేశింపబడిన ప్రాధమిక దర్యాప్తు , అన్ని అవినీతి కేసులలో శాసనబద్ధముగా నిర్వహించవలసిన అగ్యతము లేదని , మేము తీర్మానించు చున్నాము. నిర్వహింపవల్సిన ప్రాధమిక దర్యాప్తు విధానము ప్రతి ఒక్క కేసు యొక్క వాస్తవములు మరియు పరిస్థితులపై ఆధారపడి ఉండును అను విషయము అనేక సందర్భములలో ఈ కోర్టు

పునరుద్ఘాటించినది. అటువంటి దర్యాప్తు నిర్వహించుటకు నిర్ణయించబడిన పరిమితులు లేవు. అందుచేత, ఎటువంటి , లాంఛన ప్రాయమైన , సమాచార పూర్వకమైన , చర్య తీసుకోదగిన నేరమును వెల్లడించు సమాచార సేకరణ ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయు వ్యక్తికి సంతృప్తికరమైనదైతే సరిపోవును. నివేదిక సమర్పించుటకు ముందు ఎటువంటి అనుమతి లేదను వాదనలో మేము, ఎటువంటి యోగ్యత కనుగొనలేదు. విచారణ సందర్భంలో అభియోగము చేయువారు , అనుమతి సమర్పించవచ్చును , అందుచేత ముద్దాయి – ఆఫీసరు పదవి విరమణ తదుపరి , అది సమర్పించవలసిన అవసరము ఉండకపోవచ్చును. ఈ కోర్టు **కె. కాలిముత్తు మరియు స్టేట్ బై డి.ఎస్.పి** (2005) 4 ఎస్.సి.సి. 512) లో ఈ క్రింది విధంగా నిర్ణయించినది :

"15 ఫిర్యాదు ఇచ్చిన వెంటనే మరియు అందున్న ఆరోపణలు మీదట , కోడ్ నందలి విభాగము 197 ప్రకారము అనుమతి గురించి పశ్నింపవలసిన ఆవశ్యకతనుపరిగణింపనవసరము లేదు. విచారణ సందర్భంలో ఏ దశలోనైనా ప్రశ్న తలెత్త వచ్చును. ఒక దశ నుండి మరొక దశలో అనుమతి అవసరమా కాదా అను ప్రశ్నను నిర్ణయింపవలెను .............."

34. దర్యాప్తు సంస్థ , ఉద్ధేశ్యపూర్వకంగా ముద్దాయి – ఆఫీసరు పదవి విరమణ వరకు వేచి యున్నారను కారణంగా , విచారణ క్రమమును రద్దు చేయాలనుటకు , ఎట్టి ఆధారము చూపబడలేదని, హైకోర్టు సరిగానే నిర్ణయించినది. కె. కాలిముత్తులో , ముద్దాయి – ఆఫీసరు , ఒక పదవి విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగిపై అభియోగము ఉన్నపుడు , అనుమతి అవసరమా అను ప్రశ్న , విచారణ సమయంలో అటువంటి ప్రశ్న పరిశీలించవచ్చును , అని ఈ కోర్టు అభిప్రాయ పడినది. వాస్తవముగా, ఇటీవలి వినోద్ కుమార్ గార్గ్ మరియు స్టేట్ ( గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరి ఆఫ్ ఢిల్లీ ) (క్రిమినల్ అప్పీలు సంఖ్య 1781/2009 27 నవంబర్ 2019 నిర్ణయించబడినది.) తీర్పులో, ఏక్టు, సెక్షన్ 17లోబడి , పరిస్థితికి కావలసిన ర్యాంకు మరియు హోదా గల పోలీసు అధికారి వలన దర్యాప్తు జరుపబడనట్లైతే అటువంటి లోపము అపసవ్యత అవుతుంది , ఏమైనప్పటికి అటువంటి అపసవ్యత ప్రతికూల అభిప్రాయము కల్గించినచో నేరమని చెప్పు నిర్ణయము బలహీన పర్చబడదు లేక చట్టప్రకారము దోషము కాదో , అని ఈ కోర్టు అభిప్రాయ పడినది. అందుచేత, అనుమతి లేకపోవుట అనుకారణము న్యాయ ప్రక్రియను రద్దు చేయుటకు , ఆధారము కాజాలదని, సరిగానే గుర్తించబడినది.

37. ఏక్టు XVI/2018 ద్వారా ఏక్టులోని సవరించబడిన నిబంధనలు , చార్జీషీటు దాఖలు చేయుటకు ముందు అమలులోనికి , వచ్చినవని వాదించుటకు మిస్టర్. గురు కృష్ణకుమార్ , తదుపరి మద్రాస్ హైకోర్టు ఏక సభ్య ధర్మాసనం , **ఎమ్. సౌందరరాజన్ మరియు రాష్ట్ర తరపు డెప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు , విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ , రామనాధపురం** (క్రిమినల్.ఎ.(ఎమ్.డి) నెం.488/2018 మరియు క్రిమినల్ ఎమ్.పి. (ఎమ్.డి) నెం. 8712/2018 30 అక్టోబర్ 2018 పరిష్కరించబడినది. ) తీర్పును సూచించినారు. ఈ వాదనలో మేము ఎటువంటి ప్రతిభ

కనుగొనలేదు. పైన పేర్కొన్న తీర్పులో 26వ తేది జులై 2018 నుండి అమలు లోనికి వచ్చిన ఏక్టులోని సవరించబడిన నిబంధనలను, ట్రయల్ కోర్టు వర్తింప చేసినది మరియు 13(2)లో, చదువబడిన ఏక్టు, సెక్షన్ 13(1)(డి)కి లోబడిన చార్జి నుండి , ఇద్దరు ముద్దాయి లను కూడా నిరపరాదులుగా నిర్ధారించినది. సవరించబడిన ఏక్టులోని నిబంధనలు వర్తింప చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు సమర్ధనీయము కాదని మరియు , సవరణలు చేపట్టుటకు నేరములు చేయబడనవని గుర్తిస్తూ , వివాదమును, విచారణ కొరకు తిరిగి వెనుకకు పంపబడినది. ప్రస్తుత కేసులో 2018 సంవత్సరములో సవరించబడిన ఏక్టుకు చాలా ముందుగా అనగా 9వ తేది నవంబరు 2011 లో ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయబడినది. తేదీ. 26 , జూలై , 2018 నాడు చేయబడిన సవరణలకు ముందు , శాసనము ఉన్నది కనుక, అందలి నిబంధనలు ప్రకారం , ఏదైనా నేరము చేయుట జరిగినది లేనిది పరిశీలించవలసి ఉందును.

38. పై ముద్దాయి – అధికారి లేవనెత్తిన వివాదములు సంబంధించి , హైకోర్టు రికార్డు చేసిన వాదనలలో మాకు ఎటువంటి ప్రతిభ కనుపించలేదు. చట్ట రీత్యా న్యాయ ప్రక్రియను రద్దు చేయుటకు , ముద్దాయి – ఆఫీసరు లేవనెత్తిన వాదములు ఆమోదించతగినవి కావు ఆ క్రమంలో , ముద్దాయి – ఆఫీసరు దాఖలు చేసిన క్రిమినల్ అప్పీలు సంఖ్య. 1663/2019 , అతనికి వ్యతిరేకంగా కొట్టి వేయబడినది, కానీ ప్రభుత్వము దాఖలు చేసిన క్రిమినల్ అప్పీలు సంఖ్య. 1662/2019 అనుకూలంగా పరిష్కరింపబడినది.

- న్యాయమూర్తి

(ఎల్. నాగేశ్వర రావు)

- న్యాయమూర్తి

( హేమంత్ గుప్తా)

న్యూఢిల్లీ,డిసెంబర్ 06, 2019.

**గమనిక :** స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు అతడు / ఆమె యొక్క స్థానిక భాషలో అర్ధం చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లములో గల తీర్పు ప్రామాణికమైనది.